

# కలహం లేని జీవితం

ఆశీష్ రాయచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: అక్టోబర్ 2007
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల డిసెంబర్ 2020

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block, Kalyan Nagar,
Bangalore 560 043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: apcwo.org

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.
Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో ‘‘ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం’’ అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# విషయసూచిక


1. కలహం అంటే ఏమిటి?......1
2. కలహాలకు కారణాలు ఏమిటి? ......2
3. కలహం వల్ల వచ్చే దుష్ఫలితాలు ......12
4. కలహాన్ని నీ జీవితం బయట వుంచడం ......14
5. పశ్చాత్తాపము, ప్రార్ధన ......29

# 1. కలహం అంటే ఏమిటి?

అంతటా కలహాలే - కుటుంబంలో, కార్యాలయంలో, పరిచర్యలో, సంఘంలో, ఇలా అన్నిచోట్లా ఇవే మానవ సంబంధాల్ని కబళించేస్తున్నాయి. బహుశా కలహం పిలవబడే ఈ కాన్సర్ లాటి జాడ్యం ముట్టని జీవిత రంగాలు లేకపోవచ్చు. అన్నట్టు కలహం అంటే ఏంటి? విడిపోవడం, పోట్లాట, ద్వేషం, అసహ్యం, మనుషుల మధ్య శతృత్వం, లేక కుట్రలు, మొదలైనవి.

మనం ఈ కలహాలను ఇంట్లో భార్యాభర్తల మధ్య, తల్లిదండ్రుల మధ్య, తోబుట్టువుల మధ్య చూడవచ్చు. చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు బొమ్మల కోసం పోట్లాడుకొని ఉండవచ్చు. పెద్దవాళ్ళుగా స్థలాలు, ఆస్తుల కోసం పోట్లాడుకుంటాం! మన కార్యాలయాల్లో, జట్టు సభ్యుల మధ్యలో, యజమానికీ వుద్యోగికీ మధ్య పోట్లాటలున్నాయి. దురదృష్టవశాత్తు సంఘాల మధ్య కూడా, కొన్నిసార్లు ఒకే సంఘంలోని సభ్యుల మధ్య పోట్లాటలు వస్తున్నాయి. ప్రజలు ఆదివారం సంఘంలో "హలెలుయా" అని పాడవచ్చు కాని అదే సంఘంలో వున్న ఇంకొక సభ్యునితో సరిగ్గా ఉండలేకపోవచ్చు. ఇలా చెప్పడం నిజంగా విచారకరమే గాని కలహాలు కొన్నిసార్లు దేవుని సేవకుల మధ్య కూడా ఉంటాయి!

ఈ పుస్తకం ఉద్దేశాలు ఏమిటంటే:

- కలహాలకు గల కారణాలను అర్థం చేసుకోవడం,
- కలహాలు మన జీవితంపై చూపించే దుష్పరిణామాలను ధ్యానం చేయడం,
- కలహాలను ఏవిధంగా మన జీవితంలో లేకుండా చేసుకోవాలో నేర్చుకోవడం.

## 2. కలహాలకు కారణాలు ఏమిటి?

### ద్వేషం

సామెతలు 10:12
పగ కలహమును రేపును ప్రేమ దోషములన్నిటిని కప్పును.

ద్వేషం కలహానికి కారణమౌతుంది. ఉదాహరణకి, నీ ఉద్యోగంలో మొదటిరోజున నీ కొత్త జట్టుకి నీవు పరిచయం చేయబడినప్పుడు, నువ్వు బహుశా సంతోషంగా వుండి వుంటావు. కానీ జట్టులో ఉన్న ఈ ఒక్క వ్యక్తితో కలవలేకపోతున్నావని ఆ తరవాత నువ్వు తెలుసుకున్నావు. మొదట్లో నువ్వు అతనితో చక్కగా ఉండడానికి ప్రయత్నం చేశావు కాని నెమ్మదిగా అతనంటే ఇష్టపడకపోవడం, ఆ తరవాత అతని నుండి తప్పుకోవడం, ఇంకా అతన్ని ద్వేషించడం కూడా మొదలుపెట్టావు. ఈ ద్వేషం ఏదో ఒక రోజు పేలిపోతుంది కాని అప్పటివరకు నీకు అతనంటే ఇష్టంలేదని కనీసం తెలియకపోవచ్చు. కాబట్టి ఆ వ్యక్తి మీద నీ ద్వేషం అతనికి, నీకు మధ్య కలహాన్ని పెంచుతుంది.

### కోపం, మండే భావోద్రేకం

సామెతలు 15:18
కోపోద్రేకి యగువాడు కలహము రేపును. దీర్ఘశాంతుడు వివాదము నణచివేయును.

మనందరం కోపపడే గుణం ఉన్నవారమే. మనలో వున్న భావోద్రేకాలు, ఆఖరికి కోపం కూడా సరిగ్గా బయటికి వెళ్ళాలి. మనం పాపం, అన్యాయం, అసహనం లాటి అంశాల విషయంలో కోపపడాలి. కానీ మనలో కొంతమందిలో ఈ రగిలిపోవడం అనేది ఉంటుంది. దానితో ఎవరైనా కేవలం చిన్న మాట అన్నా, చిన్న కాని పని చేసినా చెలరేగిపోతాం. మన ఆధీనంలో లేని ఆవేశాలు మనం అనుకున్న దానికన్నా ఎక్కువ కలహాలకు రావడానికి కారణం కావచ్చు. కోపం కలహాలను రేపుతుంది, సంబంధాలు తెగిపోడానికి కారణమౌతుంది.

సామెతలు 29:22

కోపిష్ఠుడు కలహము రేపును. ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును.

సామెతలు 30:33

పాలు తరచగా వెన్న పుట్టును, ముక్కు పిండగా రక్తము వచ్చును, కోపము రేపగా కలహము పుట్టును.

సామెతలు 30:33 ని హీబ్రూ భాషలో అక్షరాలా చదివితే: "పాలను వత్తిడికి గురి చేస్తే వెన్న పుట్టుతుంది, ముక్కుని వత్తిడికి గురి చేస్తే రక్తము వస్తుంది, కోపాన్ని వత్తిడికి గురిచేస్తే అంటే పొదుగుతూ వుంటే కలహాన్ని పుట్టిస్తుంది."

## ముచ్చటలు, కొండెములు చెప్పడం, చాడీలు చెప్పడం

సామెతలు 26:20

కట్టెలు లేని యెడల అగ్ని ఆరిపోవును. కొండెగాడు లేని యెడల జగడము చల్లారును.

చాడీలు చెప్పేవాడు, ముచ్చట్లాడేవాడు, గుసగుసలతో మాట్లాడేవాడు, అబద్ధాలు చెప్పేవాడు కలహాలకు కారణమౌతాడు. ఉదాహరణకు, ఇద్దరు స్నేహితుల మధ్య జరిగింది చూద్దాం. ఒక స్నేహితుడు సెలవు మీద దూరంగా వెళ్లాడనుకోండి. అప్పుడు వేరే వ్యక్తి అతని గురించి అతని స్నేహితునికి లేనిపోనివి చెప్పాడు. ఈ స్నేహితుడు తిరిగి వచ్చినపుడు తన స్నేహితుడు పూర్తిగా మారిపోయినట్లు వుండడం చూశాడు. దీనికి కారణం చాడీలు చెక్కర్లు కొడుతున్నాయి. అదేవిధంగా మనం అనుకోకుండానే ఇతరుల గురించి గుసగుసలాడు కున్నప్పుడు మనుషుల మధ్యలో ఉండే సంబంధాలను పాడుచేసే కలహం అనే విత్తనాలు విత్తుతున్నాం. కాబట్టి మనం ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

సామెతలు 16:28

మూర్ఖుడు కలహము రేపును, కొండెగాడు మిత్రభేదము చేయును.

## గొడవపడే లేక పోట్లాడే తత్వం

సామెతలు 26:21

వేడి బూడిదెకు బొగ్గులు, అగ్నికి కట్టెలు, కలహములు పుట్టించుటకు కలహప్రియుడు.
గొడవలు పడే మనిషికి, మనం ఏం చెప్పినా, ఏది చేసినా అవి అతన్ని కోపపడేలా చేస్తాయి. అతని వ్యక్తిత్వంలో వున్నది ఏదో ఒకటి అతడు గొడవ పడేలా చేసి కలహాలు పుట్టిస్తాయి. అవి మిగిలిన వారందరితో సంబంధాలను తెంచేస్తుంది. ఇది వేరేవాళ్ళ తప్పుకాదు కానీ అతనిలోనే ఏదో తప్పు ఉండడంవల్ల అది అతన్ని గొడవలు పడేలా చేస్తుంది.

## గర్వం

సామెతలు 28:25
పేరాస గలవాడు కలహమును రేపును. యెహోవా యందు నమ్మకముంచువాడు వర్ధిల్లును.

ఒక టీమ్ వాళ్ళు కాన్ఫరెన్స్ గదిలో కూర్చొని ఒక ప్రాజెక్ట్ ను ఎలా చెయ్యాలో చర్చిస్తున్నారు అనుకుందాము. నువ్వు ఆ టీమ్ లో భాగంగా వున్నావు, మీ టీమ్ లీడర్ నీకులాగా పెద్ద విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడు కాలేదనుకో. అప్పుడు నీకు బదులు అతడు ఆ పనిని ఎలా చెయ్యాలో నేర్పుతుంటే నీకు అవమానంగా అనిపిస్తుంది. నీ అహంకారం నిన్ను అతని అధికారానికి లోబడనివ్వదు. ఎందుకంటే నేనైతే ఈ పని అతనికన్నా బాగా చెయ్యగలనని నువ్వు అనుకుంటావు. ఇది కలహానికి కారణమౌతుంది. మనందరిలో అహంకారం ఎక్కువై ఇతరుల మెరుగైన ఆలోచనల్ని అంగీకరించకుండా, కేవలం అవి మనం చేసే విధానం కన్నా భిన్నంగా వుండడం వల్ల వాటిని ఆమోదించకుండా నిరాకరిస్తే ఇతరులతో మన సంబంధాల్లో కలహాలకు కారణమైన వాళ్ళమౌతాము.

# స్వార్ధపూరిత ఆకాంక్ష

లూకా 22:20-27
20 ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని -ఈ గిన్నె మీకొరకు చిందింప
బడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన.
21 ఇదిగో నన్ను అప్పగించువాని చెయ్యి నాతో కూడ ఈ బల్ల మీద ఉన్నది.
22 నిర్ణయింప బడిన ప్రకారము మనుష్య కుమారుడు పోవుచున్నాడు గాని ఆయన ఎవరిచేత
అప్పగింప బడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమయని చెప్పెను.
23 వారు -ఈ పనిని చేయబోవు వాడెవరో అని తమలో తాము అడుగుకొన సాగిరి.
24 తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా
25 ఆయన వారితో ఇట్లనెను -అన్యజనములలో రాజులు వారిమీద ప్రభుత్వము చేయుదురు. వారిమీద
అధికారము చేయువారు ఉపకారులన బడుదురు.
26 మీరైతే ఆలాగు ఉండరాదు. మీలో గొప్పవాడు చిన్నవాని వలెను, అధిపతి పరిచారకుని వలెను
ఉండవలెను.
27 గొప్పవాడెవడు? భోజన పంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండు వాడే
గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను.

బహుశా యేసు తన శిష్యులతో ఆఖరి విందులో, తన సిలువ మరణానికి సిద్ధపాటుగా, ఉద్దేశ పూర్వకంగానే ప్రభురాత్రి భోజనాన్ని ఏర్పరిచాడు. ఆయన సిలువవేయబడ బోతున్నాడనీ, వాళ్ళని విడిచిపెట్టనై వున్నాడనీ తన శిష్యులకు అర్ధమమయ్యేలా చేయడానికి ప్రయత్నం చేశాడు. కాని గమనించండి, యేసు వెళ్లిపోతున్నాడని వాళ్ళు విన్నప్పుడు ఏది వారిని ఆందోళనకి గురిచేసిందో! యేసు తరవాత శిష్యులలో "బాస్" ఎవరు అనే వివాదం తలెత్తింది! ఈ అపొస్తలులే యేసుతో కూడా వుంటూ ఆయన ప్రసంగించడం, బోధించడం విన్నారు, అద్భుతాలు చెయ్యడం చూశారు. వాళ్ళ వివాదమే వాళ్ళ మధ్య కలహానికి కారణమైంది.

యేసు వాళ్ళకి ఎవరు గొప్పవాడని జవాబిచ్చాడో గమనించండి. వాళ్ళు దాన్నంతటినీ తప్పుగా అర్ధం చేసుకున్నారని ఆయన వివరించాడు. ఆయన, వాళ్ళు బహుశా లోకాన్ని చూసి లోకంలో వున్న పోలికలో వుండాలని అనుకుంటున్నారేమో అన్నాడు. యేసు, ఉన్నత స్థానంలో వున్న వ్యక్తి లోకం దృష్టిలో బాస్ గా కనబడవచ్చుగాని, అనుకరణలో మాత్రం వాళ్ళు తప్పక ఒక సేవకునివలె వుండాలి, అటువంటివాడే

దేవుని దృష్టిలో నాయకుడు అని చెప్పాడు. ఆయన, వాళ్ళల్లో అందరికన్నా ఎవడు తక్కువవాడుగా ఉంటాడో కనుగొనమన్నాడు, ఎందుకంటే అతనే వారికి నాయకుడు కాబోతున్నాడు అని చెప్పాడు. ఆ విధంగా స్వార్ధపూరిత ఆశయాలు గొడవలకు కారణమౌతాయి.

## అపార్ధం

అపొ.కా. 6:1
ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయుల మీద గ్రీకుభాష మాట్లాడు యూదులు సణగసాగిరి.

యెరుషలేములో ఉన్న సంఘంలోపలట పోట్లాటలు ఉన్నాయి. అనుదిన ఆహార పంపిణీలో తమలోని విధవరాండ్రను అశ్రద్ధ చేశారన్న కారణాన్ని బట్టి గ్రీకు భాష మాట్లాడే యూదులు (హెలెనిష్టులు) హెబ్రీ భాష మాట్లాడే యూదుల మీద సణుగుకున్నారు. వాళ్ళు ఈ విషయం అపొస్తలుల దృష్టికి తెచ్చి వాళ్ళ సమస్యను పరిష్కరించమని అడిగారు. ఈ గొడవకు వేరే తెగ వారి మీద పెట్టిన శ్రద్ధ తమ మీద పెట్టలేదన్న అపార్ధమే కారణం.

## వ్యక్తిత్వ భేదాభిప్రాయాలు

అపొ.కా. 15:36-41
36 కొన్ని దినములైన తరువాత -ఏయే పట్టణములలో ప్రభువు వాక్యము ప్రచురపరచితిమో ఆయా ప్రతి పట్టణములో ఉన్న సహోదరుల యొద్దకు తిరిగి వెళ్లి, వారేలాగున్నారో మనము చూతమని పౌలు బర్నబాతో అనెను.
37 అప్పుడు మార్కు అను మారుపేరు గల యోహానును వెంటబెట్టుకొని పోవుటకు బర్నబా యిష్టపడెను.
38 అయితే పౌలు, పంఫూలియలో పనికొరకు తమతో కూడ రాక తమ్మును విడిచిన వానిని వెంట బెట్టుకొని పోవుట యుక్తము కాదని తలంచెను.
39 వారిలో తీవ్రమైన వాదము కలిగినందున వారు ఒకనిని ఒకడు విడిచి వేరైపోయిరి. బర్నబా మార్కును వెంటబెట్టుకొని ఓడ ఎక్కి కుప్రకు వెళ్ళెను.

40 పౌలు సీలను ఏర్పరచుకొని, సహోదరుల చేత ప్రభువు కృపకు అప్పగింపబడినవాడై బయలుదేరి,
41 సంఘములను స్థిరపరచుచు సిరియ కిలికియ దేశముల ద్వారా సంచారము చేయు చుండెను.

2 తిమోతి 4:11
11 లూకా మాత్రమే నాయొద్ద ఉన్నాడు. మార్కును వెంటబెట్టుకొని రమ్ము, అతడు పరిచారము నిమిత్తము నాకు ప్రయోజనకరమైనవాడు. తుకికును ఎఫెసునకు పంపితిని.

వ్యక్తుల మధ్య భేదాభిప్రాయాలు కూడా గొడవలు తేవచ్చు. ఎందుకంటే మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన వ్యక్తిత్వం ఉంటుంది, మనం చేసేవి భిన్నంగా చేస్తుంటాము. మనం అపొస్తలులైన బర్నబా, పౌలుల మధ్య గొడవ చూస్తాం (అపొ.కా. 15:36-41). వారు కలిసి చేసిన మొదటి సువార్త ప్రయాణంలో, బర్నబాకు సమీప బంధువైన జాన్ మార్క్ అనే యవ్వనుని తీసుకెళ్తారు. జాన్ మార్క్ సంపన్న గృహానికి చెందినవాడు (అపొ.కా. లో అతని అమ్మకు పెద్ద ఇల్లు వున్నట్టు అక్కడ ప్రజలు ప్రార్థనకు కలిసేవారని రాసివుంది). అతడు తప్పక తన ఇంటిలోని వసతులకు అలవాటుపడి వుండొచ్చు. కానీ బర్నబా, పౌలులతో కలిసి ఓడలలో, బహుశా గాడిదల వీపుల మీద కూడా ప్రయాణం చేయవలసివచ్చింది. కొంత కాలం తరవాత ఆ కఠినమైన పని చేయలేనని అనుకొని ఇంటికి వెళ్ళడానికి దాన్ని వదిలేశాడు. పౌలు ఆ ఘటనను ఎప్పుడూ మర్చిపోలేదు. కాబట్టి ఎప్పుడైతే పౌలు బర్నబాలు రెండవ సువార్త ప్రయాణానికి సిద్ధమయ్యారో అప్పుడు బర్నబా జాన్ మార్క్ ను తమతో తీసుకువెళ్ళడానికి ఇష్టపడ్డాడు. పౌలు దానికి తిరస్కరించాడు. ఎందుకంటే వాళ్ళ మొదటి ప్రయాణంలో ఏం జరిగిందో అతనికి గుర్తుంది.

బర్నబానేమో కరుణ, దయ వుండి మనుషులకు రెండవ అవకాశాన్ని ఇవ్వాలని నమ్మినవాడు. కానీ పౌలు అలా చేయడానికి ఇష్టంగా లేడు. ఇలా వ్యక్తిత్వ భేదాలు గొడవకు కారణం అయ్యాయి. కానీ పౌలు తన ముసలితనంలో కొంత మెత్తబడి తిమోతికి “మార్కును వెంటబెట్టుకొని రమ్ము, అతడు పరిచారము నిమిత్తము నాకు ప్రయోజనకరమైనవాడు” (2తిమోతి 4:11) అని చెప్పాడు. జాన్ మార్క్ కూడా అప్పటికి ఆధ్యాత్మిక పరిణతి పొందాడు

# వర్గాలు, ముఠాలు

1 కొరింథీ 3:3-5
3 మీలో అసూయయు కలహమును ఉండగా మీరు శరీర సంబంధులై మనుష్యరీతిగా నడుచు
కొను వారు కారా?
4 ఒకడు -నేను పౌలువాడను, మరియొకడు -నేను అపొల్లో వాడను, అని చెప్పునప్పుడు మీరు
ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా?
5 అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా. ఒక్కొక్కరికి ప్రభువనుగ్రహించిన ప్రకారము
వారి ద్వారా మీరు విశ్వసించితిరి.

కొ'రింధు సంఘం లోపలే వర్గాలు ఉన్నాయి. కొంత మంది మేము " పౌలులాటి" క్రైస్తవులం అంటే మరి కొంతమంది "అపొల్లో లాటి" క్రైస్తవులం అని చెప్పుకున్నారు. అలా అదే సంఘంలో కొంతమంది పౌలుని మరికొంత మంది అపోల్లోని సమర్ధించారు. దేవుడు ఈ సంఘాన్ని లేపడానికి పౌలుని వాడుకున్నాడు. కాని కాలక్రమంలో సంఘంలో ముఠాలు తయారై వాటి వల్ల గొడవలు, విడిపోవడం జరిగింది.

పౌలు వాళ్లని గద్దించాడు. ఎందుకంటే వాళ్ళు సామాన్యుల వలె ఇంకా శరీరానుసారంగా ప్రవర్తిస్తున్నారు. వారిలో కొంతమంది మేము పౌలుకి చెందినవాళ్ళమని మరికొంత మంది అపొల్లోకి చెందిన వాళ్ళమని చెప్పడం సరికాదని వారికి చెప్పాడు. పౌలు అపొల్లోలు కేవలం ఎవరి ద్వారానైతే యేసుని నమ్మారో ఆ దేవుని సేవకులని వారికి చెప్పాడు. పౌలు కాదు, అపొల్లో కాదు, కాని దేవుడే వారికి యజమాని.

మనం కూడా, విశ్వాస సమూహంగా అదే మనస్సుని కలిగి ఉండాలి- సంఘమనేది మనగురించి కాదు, ఒక వ్యక్తి గురించో లేక మరొక వ్యక్తి గురించో కాదు గాని కేవలం యేసు గురించే. మనం ఎన్నడూ "మేము కాపరి వాళ్ళం". మేము "ఈ నాయకుని వాళ్ళం", "మేము ఆ సేవకుని వాళ్ళం" అనే స్థితికి ఎన్నడూ రాకూడదు. ఎందుకంటే అలా ఎప్పుడైతే జరుగుతుందో అదే సమాజంలోకి కలహాలు రావడానికి అవకాశం అవుతుంది. ప్రపంచమంతటా ఉన్న ఆయా సంఘాలు, సేవలను చూస్తే కొన్ని సంఘాలు పాడవ్వడానికి ప్రజలు కొంతమంది సేవకులను సమర్ధించడం

మొదలుపెట్టి మరి కొంతమందిని తిరస్కరించడం ప్రధాన కారణం. పౌలు 1కొరింథీ 3:21లో "యెవడును మనుష్యుల యందు అతిశయపడ కూడదు" అని రాశాడు. మనందరం దైవజనుని మీదనో, సంఘంలో ఎవరో ఒక నాయకుని మీదనో కాక, యేసు క్రీస్తు మీద దృష్టిని పెట్టగలిగితే, మనం బలంగా ఎదుగుతాం, నిలకడగా ఉంటాం, ఒకే దేహంగా ఐకమత్యంగా ఉంటాం. అయితే మనం సంఘంలో నియమింపబడిన నాయకుల అధికారాన్ని గౌరవించాలి. కాని ఈ నాయకులంతా కేవలం ఎవరి ద్వారానైతే దేవుడు పరిచర్య చేస్తున్నాడో ఆ సేవకులు మాత్రమే. ఎవరైనా నిన్ను ఎవరికి నీ మద్ధతు, ఎవరిని ఎంచుకుంటావు నువ్వు అని అడిగితే "కాపరి" అని చెప్పొద్దు, కాని "యేసు" అని చెప్పు.

యేసు వైపు చూస్తూ, రెండవ మైలు వరకు వెళ్ళి దేవుడు, ఆయన శరీరమైన మనకోసం పెట్టిన దూరాన్ని పూర్తి చేయగిలిగితే, మనల్ని ఏదీ విడదీయలేదు. నన్ను ఆశ్చర్యపరిచేది ఏంటంటే, కాపరులు ఎప్పటికి సంఘాన్ని ఏ రకమైన విడిపోవడాలు లేకుండా ఐక్యతతో వుంచగలుగుతారో! చాలా సార్లు, కాపరులు సేవకులు వాళ్ళ సంఘాల్లో రెండు లేక మూడు చీలికలు ఉన్నాయని చెప్పడం మనం విన్నాం. ఇప్పటి వరకు ఒకే ఒక కాపరి తన సంఘంలో చీలికలు లేవని చెప్పాడు. నాకు ఆల్ పీపుల్స్ చర్చ్ అలా వుండి, ఎంత పెద్దదిగా అవ్వాలని దేవుడు పిలిచాడో అంత పెద్దది అయ్యి, అందరు నాయకులు దేవుని సేవకులు కలసివుండి ఏ కాపరి మీదనో, నాయకుడో, విశ్వాసి మీదనో కాక యేసు మీదనే దృష్టి పెట్టడం చూడాలని వుంది.

గలతీ 5:19-21

19 శరీర కార్యములు స్పష్టమై యున్నవి. అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము,

20 విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు,

21 భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను,

రోమా 8:8

కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు.

## ఊహాజనిత ఆలోచనల గురించి వాదించడం

1 తిమోతి 6:3-5
3 ఎవడైనను మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక, భిన్నమైన బోధనుపదేశించిన యెడల
4 వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాస పడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ, కలహము, దూషణలు, దురనుమానము లును,
5 చెడిపోయిన మనస్సు కలిగి సత్యహీనులై దైవభక్తి లాభసాధనమనుకొను మనుష్యుల వ్యర్థ వివాదములును కలుగుచున్నవి.

వాస్తవానికి దేవుని వాక్యంలో లేని మాటలు అభిప్రాయాల గురించిన వాదోపవాదాలు కలహాలకు మరొక కారణం. సంఘల్లో ప్రజలు అల్పమైన విషయాల గురించి వాదులాడుకుంటారు. ఉదాహరణకి, మనుషులకు బాప్తిస్మం ఇవ్వడానికి ముంచేప్పుడు, ఏది "సరైన పద్ధతి"- ముందుకి ముంచడమా, వెనక్కి ముంచడమా అని కొంతమంది వాదులాడుకుంటారు. వాళ్ళు బైబులు చరిత్రకారుల్ని ఉటంకిస్తూ వాళ్ళు ఇలా బాప్తిస్మం ఇచ్చారు అని చెప్తారు. నేను ఏం చెప్తానంటే నీళ్ళల్లోకి వెళ్ళినవాడు బతికి బయటికి వస్తే, అతడు బాప్తిస్మం తీసుకున్నట్టే! ప్రజల అభిప్రాయాల మీద కొట్లాడుకోవడం కంటే, సంపూర్ణతనిచ్చే, వివాదాలకు తావులేని దేవుని వాక్యం మీదకు దృష్టి సారించి, జనాల అభిప్రాయాలను పక్కనపెడదాం. ఊహాజనిత ఆలోచనల నుండి నువ్వు తప్పుకో. ఏవైనా సిద్ధాంతాలు దేవుని వాక్యంలో స్పష్టంగా లేకపోతే, వాక్యంలో మనకు అర్థం అయినవాటి ప్రకారం బతుకుదాం.

## వెర్రి ప్రశ్నలు

2 తిమోతి 2:23-25
23 నేర్పులేని మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి అట్టివాటిని విసర్జించుము.
24 సత్యవిషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును;
25 అందువలన సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకొని మేలుకొనెదరేమో అని,

26 ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను.

మూర్ఖపు, అజ్ఞానపు ప్రశ్నలకు దూరంగా వుండండి. ఎందుకంటే అవి కేవలం కలహాలు పుట్టిస్తాయి. ఉదాహరణకు, నీ కాలేజ్ స్నేహితుడు జాన్ కి సాక్ష్యం చెప్పాలనుకున్నావు. అతడు క్రైస్తవ నేపనేపథ్యం ఉన్నవాడే కాని ఇంకా విశ్వాసి కాలేదు. నువ్వు అతన్ని చర్చికి ఎందుకు వెళ్లట్లేదని అడిగావు. దానికి బదులుగా అతడు వెంటనే నిన్ను "తిరిగి జన్మించాలనే రకం" వాళ్ళల్లో నువ్వా ఒకడివా అని అడిగాడు. అతడు నిన్ను కయీనుకి, హేబెలుకు భార్యలు ఎక్కడనుండి వచ్చారో చెప్తే, నువ్వు పంచుకునేదంతా వింటానని అంటాడనుకో. అది నిన్ను ఇబ్బంది పెట్టుద్ది. ఇక నువ్వు ఆ ప్రశ్నకు జవాబు చెప్పడానికి జ్ఞానం ఇవ్వమని దేవున్ని అడగడం మొదలెడతావు. అప్పుడు నువ్వు నీ స్నేహితునికి కయీను, హెబెలులు తమ సోదరీలను పెళ్లిచేసుకొని వుంటారని చెప్తానని అనుకోవచ్చు. దానికి అతడు హేళన చెయ్యొచ్చు. నువ్వు బాధతో అతనివద్ద నుండి వెళ్లిపోవలసి రావచ్చు.

అందుచేత గొడవలను రేపే ప్రశ్నలనుండి తప్పించుకోవడం తెలివైన పని. పౌలు దేవుని సేవకులు గొడవలకు తప్పక దూరంగా ఉండాలని హెచ్చరించాడు. నువ్వు బైబులుకి సంబందించిన అన్ని ప్రశ్నలకు జవాబులు తెలిసికొని వుండాలని లేదు. అలాటి ప్రశ్నలకు జవాబులు చెప్పడం వాస్తవానికి జాన్ వేరొక ప్రశ్న వేసెలా చేసింది. అది తిరిగి తీవ్రమైన వివాదాలకు తీసుకెళ్లి బహుశా అతనితో నీ స్నేహాన్ని విచ్ఛిన్నం చెయ్యొచ్చు. దానికి బదులుగా జాన్ కి ఏదైనా ఉపయోగకరమయ్యింది చెప్పగలనని చెప్పి ఆ మీదట క్రీస్తుకి అతని మీద ఉన్న ప్రేమ గురించి చెప్పు

# 3. కలహం వల్ల వచ్చే దుష్ఫలితాలు

యాకోబు 3:16
ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచకార్యమును ఉండును.

## గందరగోళానికి, ప్రతి చెడ్డ పనికి తలుపు తెరుస్తాయి

ఎక్కడైతే అసూయ, స్వార్ధపూరిత ఆశయం, స్వప్రయోజనం ఉంటాయో అక్కడ కలహం ఉంటుందని బైబిల్ చెప్తుంది. ఎప్పుడైతే మనం ఒకరితో గొడవకు దిగుతామో, వాస్తవానికి మనం గందరగోళానికి, ప్రతి చెడ్డ పనికి తలుపు తెరుస్తున్నాం. అది తలుపు తెరచి సైతానుని వచ్చి పార్టీ చేసుకోమని చెప్పడంతో సమానం! మనమే మన జీవితాల్లో సైతాను వాడికి ఇష్టమైనవి—అనారోగ్యంతో మన శరీరాలను పాడు చేయడానికి, మన వ్యాపారాల్లో, కుటుంబాల్లో గందరగోళం సృష్టించడానికి, క్రుంగజేయడం, అపజయం, ఆర్థిక లేమి లాటివి చెయ్యడానికి ఉచిత ప్రవేశాన్ని ఇచ్చినవారమౌతాం. మనం ఎప్పుడైతే గొడవల్లోకి వెళ్తామో అక్కడ ప్రతి దయ్యపు పని వుంటుంది.

ఉదాహరణకు, ఒక సంఘం గొడవల్ని రావడాన్ని అనుమతిస్తే, ఆ సంఘం త్వరలో తప్పక శిధిలమై పోవచ్చు. సైతాను ఆ అవకాశాన్ని తీసుకొని సంఘంలో ప్రవేశించి ఆ సమాజంలో అన్నిరకాల చెడుని చేయడం మొదలుపెట్టి దాన్ని పాడు చేస్తాడు. అదే విధంగా భార్యాభర్తల మధ్య పొసగకపోవడం వలన గొడవలు వైవాహిక జీవితంలోకి వస్తే, సైతాను ఆ గృహాన్ని పాడుచేస్తాడు. కొన్ని వివాహాలలో ఘర్షణలే లేవని కొంతమంది అనుకున్నా, మనందరికీ ఘర్షణలు ఉన్నాయి. దీనిలో నా భార్య యామీ, నాకు కూడా మా భాగం వుంది. కాబట్టి గొడవలను మన జీవితాలకి బయట వుంచడానికి మనం చెయ్యవలసింది చెయ్యకపోతే శత్రువు వచ్చి మన వివాహాల్ని విడదీసి, జీవితాల్ని పాడుచేస్తాడు.

అందుచేత, ఇతరులు ఏమి చెప్పారు, చేశారనే దానితో నిమిత్తం లేకుండా, మనం గొడవలు లేకుండా జీవించడానికి దేవుని సహాయాన్ని ఎల్లప్పుడూ అడగాలి. మన జీవితంలో ఎటువంటి చెడూ రాకుండా ఉండాలంటే, కాన్సర్ అని పిలవబడే కలహాల నుండి మనల్ని మనం తప్పకుండా కాపాడుకోవాలి.

# 4. కలహాన్ని నీ జీవితం బయట వుంచడం

ప్రతి ఒక్కరూ పోట్లాటాల్ని అనుభవించినవారే! మనందరం ఇతరులతో గొడవపడిన సందర్భాలు ఉన్నవాళ్లమే, కాని కలహం అనేది చాలా ప్రమాదకరమైనది, దాన్ని మన జీవితాలకు దూరంగా ఉంచడానికి శాయశక్తులా ప్రయత్నం చేయాలి.

సామెతలు 17:1
రుచికరమైన భోజన పదార్థములున్నను కలహముతో కూడియుండిన ఇంట నుండుటకంటె నెమ్మది కలిగియుండి వట్టి రొట్టెముక్క తినుట మేలు.

సంతోషానికి గుర్తులైన విందులు విలాసాలు ఉన్నా కేవలం కలహమే వున్న పెద్ద ఇంటిలో ఉండడం కంటే కొన్ని రొట్టె ముక్కలు ఉన్న చిన్న స్థలంలో జీవించడమే మంచిది.

సామెతలు 20:3
కలహమునకు దూరముగా నుండుట నరులకు ఘనత మూర్ఖుడైన ప్రతివాడును పోరునే కోరును.

కలహాన్ని నివారించడం గౌరవప్రదం. ఎందుకంటే ఏ మూర్ఖుడైనా దానివల్ల సమస్యల్లో పడతాడు. పెద్దగా తెలివితేటలు అవసరం లేదు. కాని గుణవంతుడైన పురుషుడేగాని, మర్యాదగల స్త్రీయేగాని గొడవకు దిగకూడదని నిర్ణయించుకున్నపుడు అది గౌరవప్రదం అవుతుంది.

సామెతలు 20:3 పవిత్ర గ్రంథం
కలహమునకు దూరముగా నుండుట నరులకు ఘనత మూర్ఖుడైన ప్రతివాడును పోరునే కోరును.

కలహాన్ని దూరంగా వుంచడం మంచి స్వభావానికి గుర్తు.

## జగడానికి అవకాశం ఇవ్వొద్దు

సామెతలు 17:14 (పవిత్ర గ్రంథం)
కలహ ప్రారంభం ఆనకట్టలో పగులులాంటిది. జగడం మొదలు కాకముందే దాన్ని విసర్జించు.

ఉదాహరణకి, ఒక స్నేహితునితో కలసి కాఫీ తాగుతూ కూర్చున్నప్పుడు, మనం అనేక విషయాల గురించి మాట్లాడుకుంటూ ఎవరు మంచి క్రికెటరో చర్చించడం మొదలుపెట్టాం. ఒకరు సచిన్ అని, స్నేహితుడేమో వేరే పేర్లు సూచించి వుండవచ్చు. అలా చర్చ కొనసాగింది. కాని "వేడి" పెరిగినట్టు కూడా మనం గమనించి ఉండవచ్చు. ఊరికినే, మంచి పద్ధతిలో, అర్ధవంతమైన చర్చతో జరిగిన సంభాషణ తీవ్రమైన చర్చగా మారి ఉండవచ్చు. ఇది లోతైన చర్చకు దారితీస్తున్నట్టు కనబడుతుంది! కొట్లాట కూడా అయ్యుండవచ్చు. అలాంటప్పుడు, వేడి పెరుగుతున్నట్టు అనిపించగానే, ఆ చర్చను అక్కడే ఆపేస్తే మంచిది. మనం ఆ విషయాన్ని తప్పకుండా మార్చి వేరేదాని గురించి మాట్లాడడం మొదలుపెట్టాలి. మనం అటువంటి పరిస్థితి నుంచి ఎప్పుడు బయటకు రావాలో తెలుసుకోవటం అవసరం. ఎప్పుడైతే ఆనకట్టలో పగుళ్ళనుండి నీరు కారడం చూస్తామో, ఆనకట్ట కొట్టుకుపోక ముందే దాన్ని సరిచేయాలి. మనం జగడానికి అవకాశం ఇవ్వొద్దు!

### నీ పని నువ్వు చూసుకో

మన పని మనం చేసుకోవడం తెలిగ్గా కనబడొచ్చు కాని కొన్నిసార్లు చెయ్యడానికి చాలా కష్టం. మనం ఏం చెయ్యాలో మనమే ఆలోచించాలి, ఇతరులు ఏం చెయ్యాలో వాళ్ళనే ఆలోచన చేసుకోనివ్వాలి. ఇది సంబంధాల్లో గొడవలను నివారిస్తుంది.

సామెతలు 26:17
తనకు పట్టని జగడమును బట్టి రేగువాడు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకొనువానితో సమానుడు.

తరచూ ఇండియాలోని మన నగర వీధుల్లో, ఎవ్వరికీ తెలియని దానిగురించి ఇద్దరు రోడ్డుపక్కనే కొట్లాడుకోవడం చూడవచ్చు. ఉదాహరణకు, ఒక రోజు మనం రోడ్డు పక్కనే వెళ్తుండగా అలాంటి కొట్లాట చూశామే అనుకో. మనం ఆ రోడ్డుపక్కన కొట్లాడుకొంటున్నవాళ్లకి తెలియనివాళ్ళమైనా, మనం ఆ పరిస్థితికి తప్పక "ప్రధాన

న్యాయమూర్తి" గా ఉండాలనిపించి, ఆ కొట్లాట ఇరువైపులది విన్నాము. తరవాత ఉన్నట్టుండి అది మనకి తెలియక ముందే, మన చొక్కాయి చేతులు పైకి మడతెట్టి ఆ గొడవలో కలిసిపోయాం. అది అనవసరంగా ఇబ్బందిని కొనితెచ్చుకోవడమే. ఈలాటిదాని గురించే బైబిల్ "మనది కాని పోరులో దూరొద్దని" అది ఒకడు కుక్క చెవి పట్టుకోడంలాటిదని హెచ్చరిస్తుంది.

"నీకు హాని చేయని వానితో నిర్నిమిత్తంగా జగడమాడవద్దు" (సామె 3:30)—ఇది సామాన్యంగా తెలిసిన విషయమే, సామెతల పుస్తకంలో కూడా చెప్పబడింది. మనకేమీ హాని చెయ్యని ఇద్దరు రోడ్డుమీద కొట్టుకుంటున్నారు, కానీ మనమేదో న్యాయం తీర్చాలనుకుంటాం! కాని అటువంటప్పుడు, మనం నిజంగా సాయపడాలనుకుంటే పోలీసుని పిలవడం తెలివైనపని అయ్యుండేది. అలానే ఎవరిదో సమస్యకు దూరంగా ఉండడం మంచి ఆలోచన అయ్యుండేది. మనం మనది కాని సమస్యలో ఎప్పుడు దూరకుండా ఎల్లప్పుడూ మన పని మనం చేసుకోవడం అవసరం!

## నీ ఉద్దేశాల్ని గమనించుకో

చాలాసార్లు మన ఉద్దేశాలు తప్పుగా వుండొచ్చు. మనం కలహము చేత ప్రేరేపించబడినప్పుడు ఇబ్బందుల్లో పడతాం.

ఫిలిప్పీ 2:3
కక్షచేతనైనను వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు ...

కలహం చేత ప్రేరేపింపబడినది ఏదీ చేయకూడదు. ఉదాహరణకు, ఎవరైనా మనకి పంపిన మెయిల్ మనల్ని కలవరపెడితే, ఆ వ్యక్తికి మరుసటి రోజు ఒక వైరస్ పంపాలని అనుకోకూడదు! మనం అలా చేసి ఉంటే, మనం కేవలం పోట్లాటకి మన జీవితంలో కాళ్లూనడానికి పెద్ద స్థలం ఇచ్చిన వాళ్ళమౌతాం.

యాకోబు 4:1-2

1 మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛల నుండియే గదా?

2 మీరాశించుచున్నారు గాని మీకు దొరుకుట లేదు, నరహత్య చేయుదురు మత్సరపడుదురు గాని సంపాదించు కొనలేరు, పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడుగనందున మీకేమియు దొరుకదు.

చెడు పనులను చెడు ఉద్దేశాలతో చేసినప్పుడు మన మధ్యలో పోరాటాలు, పోట్లాటలు ఉంటాయి. కాబట్టి మన ఉద్దేశాల్ని ఎల్లప్పుడూ గమనిస్తూ వాటిని కాపాడుకోవాలి. ఒకరు చేసింది తిరిగి వాళ్ళకి చేయాలనే ఉద్దేశాలు మనకి ఉంటే, అది పోట్లాట వల్ల ప్రేరేపించబడింది. మనం అలా ఎప్పటికీ చేయకూడదు.

## నీ మాటలను గమనించుకో

మనం మన మాటల గురించి జాగ్రతగా ఉండాలి.

సామెతలు 18:6

బుద్ధిహీనుని పెదవులు కలహమునకు సిద్ధముగా నున్నవి. దెబ్బలు కావలెనని వాడు కేకలు వేయును.

బుద్ధిలేని మాటలు మాట్లాడడం మనల్ని పోట్లాటల్లోకి తీసుకెళ్తాయి. దానికి మనం మంచి దెబ్బలు తినదగినవారమే. బుద్ధిలేని మాటలు మనుషుల్ని వివాదాల్లోకి తీసుకెళ్తాయి. కాబట్టి మనం మాట్లాడే మాటల్ని తప్పక గమనించుకోవాలి.

సామెతలు 22:10

తిరస్కారబుద్ధి గలవాని తోలివేసిన యెడల కలహములు మానును. పోరు తీరి అవమానము మానిపోవును.

ఎగతాళి చేసేవాడు విమర్శించే మాటలు తప్ప ఇంకేమీ మాట్లాడడు. ఇటువంటి వాళ్ళని నిరంతరం ఢీ కొనక తప్పదు. ఉదాహరణకు, నువ్వు ఒక కొత్త కంపెనీలో పనిచేయడం మొదలుపెట్టినప్పుడు, నువ్వు ఒక వ్యక్తికి పరిచయం చేయబడినప్పుడు అతడు “గౌరవమైన” వాడని అనుకున్నావు, ఎందుకంటే అతడు అక్కడ గత 25

సంవత్సరనుండి పని చేస్తున్నాడు. అతడు "నేను కంపెనీలో "పాత గుర్రాన్ని" ఇక్కడ జరిగినవన్నీ నాకు తెలుసు" అని చెప్పాడు. తరవాత అతడు అక్కడ జరిగిన ప్రతికూల ఘటనలగురించే ఎక్కువగా చెప్పడం మొదలుపెట్టాడు. అతనికి చెప్పడానికి ఇంక మంచి విషయాలేమీ లేవన్నట్టు ఉంది! అతడు కంపెనీలో ఉన్న మిగిలిన వాళ్లందరి గురించి లేనిపోనివి చెప్పడం విన్నాక, అతడు గత 25 సంవత్సరాలుగా ఆ ఉద్యోగానికే అతుక్కొని ఎందుకు ఉన్నాడో నీకు అర్ధం కాలేదు. అటువంటి వ్యక్తి చాలా గొడవలు పుట్టిస్తాడు, అతన్ని బయటికి తోసెయ్యాలని బైబిల్ చెప్తుంది. అప్పుడు వివాదాలు, గొడవలు కూడా రావు.

మన మాటలు మనల్ని చాలాసార్లు సమస్యలోకి తీసుకెళ్తాయి. కాబట్టి మన మాటల్ని మనం గమనించుకో వలసిన అవసరత ఉంది. కొన్నిసార్లు మనం అన్నవి తేలిగ్గా అన్నా అవి గొడవలు పుట్టించవచ్చు. మనం మన స్నేహితుల జుట్టు రంగు గురించి సరదాగ మాట్లాడుకొని వుండవచ్చు, కాని ఎగతాళిగా అనిన ఆ మాటలు వాళ్ళని గాయపరచి ఉండవచ్చు. వాళ్ళు బహుశా వాళ్ళు జుట్టుని ఆ రంగులోకి తెచ్చుకోడానికి చాలా డబ్బులు ఖర్చు చేసి ఉండవచ్చు. అందుచేత మనమేమైతే చెప్పామో అవి వాళ్ళని అవమానపరచి ఉండొచ్చు. అది వాళ్ళతో స్నేహాన్ని కూడా పోగొట్టుకొనేలా చెయ్యొచ్చు. మనం సమస్యలో పడకుండటం కోసం మన మాటల విషయంలో జాగ్రత్తగా, తెలివిగా ఉండాలి. ఈ చిన్న విషయాల గురించి జాగ్రత్త తీసుకుంటే కలహాలకి అవకాశం ఉండదు!

## నీ నిగ్రహాన్ని అదుపులో ఉంచుకో

సామెతలు 15:18
కోపోద్రేకి యగువాడు కలహము రేపును. దీర్ఘశాంతుడు వివాదము నణచివేయును.

ఆగ్రహంతో వున్న మనిషి, కోపిష్ఠి గొడవలు రేపుతాడు! కాని నిదానస్తుడు వివాదాన్ని మాన్పుతాడు! నేను రక్షింపబడిన మొదట్లో, 12 సంవత్సరాల వయస్సులో, క్రైస్తవ విశ్వాసంలో అప్పుడే ఎదుగుతూ వున్నా, నాకు ఉద్రేకం అదుపులో ఉండని చాలా తీవ్రమైన సమస్య వుండేది. ఒక రోజు నేను ప్రేమించిన ఆట ఫుట్ బాల్ ఆడుతున్నప్పుడు, పిల్లల్లో ఒకడు నన్ను పడేశాడు. నాకు చాలా కోపం వచ్చి, వెనక్కి

తిరిగాను, ఎవరై వుంటారో కూడా చూడకుండా, అతన్ని వీపుమీద గట్టిగా కొట్టాను. ఆ తరవాత అతడు కూడా విశ్వాసేనని, మేమిద్దరం ఒకే ప్రార్థనా గుంపులో ఉన్నామని నెమ్మదిగా గ్రహించాను! అంతటితో అతనితో నా స్నేహం ముగిసింది. మేమిద్దరం విశ్వాసులమే అయినా, సహనాన్ని కోల్పోయాం. నేను నా నిగ్రహాన్ని కోల్పోయి అతన్ని ఎంతగా గాయపరిచానంటే అతడు బహుశా దాన్ని ఎప్పుడూ మర్చిపోయి ఉండకపోవచ్చు. నేను తర్వాత రోజుల్లో దాని గురించి పశ్చాత్తాప పడవలసి వచ్చింది. ఆ స్నేహితుడు దేవునితో నా నడవడికలో సహాయపడి వుండేవాడేమో. కాని నేను నా ఆవేశాన్ని అణచుకోకపోవడం వల్ల ఒక స్నేహితుణ్ణి పోగొట్టుకున్నాను.

సామెతలు 16:32

పరాక్రమశాలికంటె దీర్ఘశాంతము గలవాడు శ్రేష్ఠుడు. పట్టణము పట్టుకొను వానికంటె తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్ఠుడు.

మనం మన ఆవేశాల్ని అదుపులో ఉంచుకో గలిగితే, మనం ఆర్నాల్డ్ స్కార్జ్నెగ్గర్ కన్నా మెరుగైన వాళ్లంగా ఎంచబడతాం! అతనికన్నా ఎక్కువ బలం కలవారమౌతాము. ఎందుకంటే బైబిల్, మనం త్వరగా కోపపడకుండా ఉంటే, బలిష్టులకన్నా మించిన వారమని చెప్తుంది! తన ఆత్మను అదుపులో ఉంచుకున్నవాడు ఒక పట్టణాన్ని జయించేవానికన్నా బలవంతుడు! నా ఆవేశాల్ని నేను అదుపులో ఉంచుకో గలిగితే, బలం కలిగి ఉండడంకన్నా మించినవాడిని, ఒక పట్టణాన్ని జయించ గలవానికన్నా మించిన వాడినని, నాకు నేను చెప్పుకుంటాను. నన్ను నేను నిమ్మళముగా ఉంచుకోవడానికి నా కోపాన్ని నా అదుపులో ఉంచుకోడానికి, సామె 16:32ని తరచూ నాకు నేను చెప్పుకుంటూ ఉండే వాడిని. కాబట్టి మన కోపాన్ని అదుపులో ఉంచుకుంటే, మన జీవితానికి కలహాన్ని దూరంగా ఉంచొచ్చు

సామెతలు 25:8

ఆలోచన లేక వ్యాజ్యెమాడుటకు పోకుము. నీ పొరుగువాడు నిన్ను అవమానపరచి -దాని అంతమున ఇక నీవేమి చేయుదువని నీతో అనునేమో

## అవమానాలను పట్టించుకోని సామర్ధ్యం పెంచుకోవాలి

సామెతలు 12:16
మూఢుడు కోపపడునది నిమిషములోనే బయలుపడును. వివేకి నిందను వెల్లడిపరచక యూరకుండును.

ఒక మూర్ఖుని ఆగ్రహం త్వరగా తెలుస్తుంది. అతడు అవమానం పొందితే, వెంటనే ప్రతీకారం తీర్చుకుంటాడు! అతనికి ఆలోచించడానికి సమయం అవసరంలేదు. కాని జ్ఞానం కలవాడు అవమానాన్ని కప్పిపుచ్చుతాడు. అతడు దానికి స్పందించడు కాని దాన్ని మర్చిపోతాడు! అవమానాల్ని పట్టించుకోని సామర్ధ్యాన్ని అభివృద్ధి చేసుకో. మనం ప్రతికూలంగా స్పందిస్తే తప్ప అవమానాలు మనల్ని మార్చలేవు. అవి కేవలం మనుషుల అభిప్రాయాలు. మనం క్రీస్తులో ఎవరిమో మనకు తెలిస్తే, ఇతరులు మనల్ని అవమానపరచినప్పుడు అది మనల్ని బాధపరచదు.

1 పేతురు 2:23
ఆయన దూషింపబడియు బదులు దూషింప లేదు, ఆయన శ్రమ పెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను.

యేసు అవమానపరచబడినప్పుడు ప్రతీకారం తీర్చుకోలేదు. మనం ఆయన మాదిరిని అనుసరించాలి. మనం అవమానాల్ని పట్టించుకోకూడదు. వాటిని బాతు వీపుమీద పడ్డ నీటిలా వెళ్లిపోనివ్వాలి. అప్పుడు మన ఆవేశాలను అదుపులో ఉంచుకుంటాం, ఆందోళనపడం.

## మృదువుగా స్పందించే శక్తిని అభివృద్ధి చేసుకో

సామెతలు 15:1
మృదువైన మాట క్రోధమును చల్లార్చును. నొప్పించు మాట కోపము రేపును.

ఉదాహరణకు, ఎవరైనా గొడవ మొదలుపెట్టడానికి నీ దగ్గరకు వచ్చినప్పుడు, వాళ్ళ నోటినుండి సెగలు కక్కుతున్నట్టు అనిపించినపుడు వాళ్ళ మాటలు వేడిగా ఎర్రగా ఉండి ఇక అవి నీ మీద చిమ్మడానికి సిద్ధంగా ఉన్నట్టు అనిపించినప్పుడు, నువ్వు

ప్రశాంతంగా ఉండు. నువ్వు ఎప్పుడైతే మృదువైన జవాబుతో స్పందిస్తావో, నిన్ను నీవు గొడవకు దూరంగా ఉంచుకున్నావు. మృదువైన సమాధానం క్రోధాన్ని ఆపివేస్తుంది! కాని మనలో చాలామంది దానికి భిన్నంగా స్పందిస్తాం. మనం ఇతరులతో విభేదించి పెద్ద స్వరంతో ఎదుటి మనిషి మీద నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తాం. ఇది కేవలం పరిస్తితి అంతా ఉద్రిక్తమవ్వడానికే ఉపయోగపడుతుంది. ఇందుకే బైబిల్ మృదువైన జవాబు కోపమును మాన్పివేస్తుందని చెప్తుంది. ఒకవేళ ఎదుటి వ్యక్తి కోపంగా ఉన్నా, మనం తప్పక మృదువుగానే స్పందించడానికి నిశ్చయించుకోవాలి.

2 తిమోతి 2:24

24 ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు, జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను.

మనము దేవుని సేవకులుగా, ఏ మాత్రం పోట్లాడకుండా అందరితో మర్యాదగా వుండి, బోధించగలిగి, సమాధానముతో ఉండాలని బైబిల్ ఉపదేశిస్తుంది. కాబట్టి మనము సాత్వికముతో స్పందించే సామర్థ్యమును పెంపొందించుకోవాలి. మనము ఉద్రిక్త పరిస్థితులలో ఎల్లప్పుడూ నొప్పించని ప్రత్యుత్తరం ఇవ్వాలి, మృదువుగా సమాధానం చెప్పాలి. అది చాలాసార్లు పరిస్థితిని శాంతింపజేసి మన జీవితం నుండి గొడవలను దూరంగా ఉంచుతుంది.

## లోబడడం

మనం లోబడే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి. మనం చాలాసార్లు తగని విషయాలలో, అంటే అంతగా ప్రాధాన్యత లేని విషయాలలో, మొండిగా వుంటాం. మన మొండితనం మన జీవితంలో గొడవకు కారణమౌతుంది. అబ్రాహాము, లోతుల విషయం చూడండి (ఆది 13:1-18).

లోతు అబ్రాహాము బంధువు. దేవుడు వాళ్ళకి ఇవ్వనైయున్న ప్రదేశానికి వెళ్తూ వుండగా, వారిద్దరికీ విస్తారమైన పశువులు, చాలామంది పనివారు ఉన్నారు. చాలాసార్లు రెండువైపుల పనివారు ఒకరితో ఒకరు కొట్లాడుకున్నారు! వారి ప్రయాణమంతటిలో చాలా కొట్లాటలయ్యాయి! అబ్రాహాము జరుగుతున్నది తెలిసికొని

లోతుతో వారి ప్రయాణంలో ఇలా జరుగుతూ ఉండడం మంచిది కాదని చెప్పి, తనకిష్టమైన గ్రామాన్ని యెంచుకోమనీ, తానేమో దానికి వ్యతిరేక దిశగా వెళ్తానని చెప్పాడు. అతడు లోతుకి ఇష్టమైన ప్రదేశాన్ని కోరుకోమని చెప్పడం ద్వారా అక్షరాలా లోబడ్డాడు!

లోతు చుట్టూ కలయజూసి సొదొమ గొమొర్రాలు మైదాన ప్రదేశాలని చూసి, అది సారవంతమైన ప్రాంతమని అక్కడికి వెళ్లడానికి ఎంచుకున్నాడు. అతడు తన మందనంతటినీ, మనుషులను తీసుకొని సొదమ గోమొర్రాల్లోకి వెళ్లారు. లోతు వెళ్ళిపోయిన వెంటనే, దేవుడు అబ్రహామును లేచి ఆ భూభాగమంతటిలో నడవమన్నాడు. అప్పటినుండి అతని మందలు బహుగా పెరగడం మొదలయ్యింది. ఆఖరికి అబ్రాహాము సేవకుడు కూడా అతని యజమానిని దేవుడు ఆశీర్వదించాడని ధృవీకరించాడు. లోతు అయితే సొదమ, గొమొర్ర లకు వెళ్ళాడు, కలిగినదంతా నాశనమైపోయింది, కట్టు బట్టలతో ప్రాణం కాపాడుకోడానికి పారిపోవలసివచ్చింది! అబ్రాహామేమో లోబడినట్టు గుర్తుంచుకోవాలి!

కాబట్టి మనం పోయేవాటిని పోనివ్వడం కూడా నేర్చుకోవాలి! ఉదాహరణకు, మీ కుటుంబానికి చెందిన అపార్ట్మెంట్ విషయంలో వివాదం ఉందనుకోండి. నీకు రావలసిన దానికన్నా తక్కువ వాటా ఇచ్చారనుకో, ఇచ్చినదానికి లోబడి, ఆమోదించు. నువ్వు మొండిగా పోట్లాడి, ఆస్తిలో నీకు రావలసిన అసలు వాటా వచ్చేందుకు నీ "స్నేహితునివలె" గొడవ పడవచ్చు లేదా లోబడటం ద్వారా గొడవని నీ గుమ్మానికి దూరంగా వుంచవచ్చు! అలా చేయడం ద్వారా దేవుని ఆశీర్వాదాలు నీ జీవితంలోకి వస్తాయి!

మనం కలహంతో స్నేహం చేస్తే, ఆకాశాలు మూసుకుంటాయి. ఆశీర్వాదాలు అక్కడ ఉండవు. దానికి బదులు, గొడవను తలుపు బయట ఉంచితే, దేవుడు నిజంగా ఆయన ఆశీర్వాదాలను కుమ్మరించగలడు. అబ్రాహాముకు అదే జరిగింది. లోతు వెళ్ళిపోయిన రోజునే, దేవుడు మిగిలినదంతా అబ్రాహాముదేనని చెప్పాడు. దేవుడు అతనికి స్నేహితుడనని, అన్ని విషయాలలో అతనితో ఉంటానని చెప్పాడు. ఏదైతే అబ్రాహాముకి చిన్నపాటి బేరంగా కనిపించిందో దానినే దేవుడు గొప్ప ఆశీర్వాదంగా మార్చివేశాడు. అసలుకి లోతు ఆ ప్రాంతానికి ఒక వైపు చూసి, "తక్కువ వెల" కలదిగా చూసి, సారవంతమైన మైదాన ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. అతడు ఏదైతే పెద్ద

వెలలేనిదని అనుకున్నాడో దాన్ని అబ్రాహాముకు విడిచిపెట్టాడు! కాని దేవుడు అబ్రహాముతో ఉన్నాడు. కాబట్టి మనం గొడవలను దూరంగా ఉంచాలనే ఒకే ఒక ఉద్దేశంతో లోబడడం నేర్చుకుంటే దేవుని ఆశీర్వదాలను చూస్తాం.

## సాత్వికము బలహీనత కాదు

కీర్తన 37:11

దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహు క్షేమము కలిగి సుఖించెదరు.

నిజానికి బలముకు మరో రూపమే సాత్వికం. సాత్వికులు భూమిని సొంతం చేసుకుంటారని బైబిల్ చెప్తుంది. సండే అనే వార్తా పత్రిక లో సాత్వికులు భూమిని సొంతం చేసుకోరని ఒక వ్యాసం వచ్చింది. కాని బైబిల్ మాత్రం సాత్వికులే భూమిని సొంతం చేసుకుంటారని చెప్తుంది. బహుశా దాన్ని చూడడానికి తగినంతకాలం మనుషులు జీవించి ఉండకపోయి వుండవచ్చు. దేవుడు ఎప్పుడూ విఫలమవ్వడు, ఆయన వాక్కు సత్యం. సాత్వికులు భూమిని సొంతం చేసుకుంటారు.

## త్వరగా సమాధానపడు

మత్తయి 5:9,25-26

9 సమాధానపరచువారు ధన్యులు. వారు దేవుని కుమారులన బడుదురు.

25 నీ ప్రతివాదితో నీవును త్రోవలో ఉండగానే త్వరగా వానితో సమాధాన పడుము. లేని యెడల ఒకవేళ నీ ప్రతివాది నిన్ను న్యాయాధిపతికి అప్పగించును, న్యాయాధిపతి నిన్ను బంట్రౌతుకు అప్పగించును, అంతట నీవు చెరసాలలో వేయబడుదువు.

26 కడపటి కాసు చెల్లించు వరకు అక్కడ నుండి నీవు వెలుపలికి రానేరవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

హెబ్రీ 12:14

అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు.

రోమా 12:18
శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి.

యేసు మన విరోధులు మనల్ని కోర్టుకి తీసుకెళ్ళి జడ్జి నుండి తీర్పు పొందక ముందే వారితో సమాధానపడమని బోధించాడు. మనం ఎప్పుడూ సమాధానపరిచేవారిగా, లోబడేవారిగా లేక వెళ్లనిచ్చే వారిగా ఉండాలి. మనం గొడవలను దూరంగా ఉంచాలనే లక్ష్యం కలిగి వున్నంతవరకు, దానిని లోబడడం ద్వారా సాధించగలిగితే, దేవుని ఆశీర్వాదాలు మన జీవితంలో తప్పక మన వెంబడి వస్తాయి. ఒకవేళ లోబడడం ద్వారా ఏమైతే పోగొట్టుకుంటామో, దానికన్నా యెక్కువ రెట్లు మనకు ఇవ్వగలడు!

## తప్పుల లెక్కను ఉంచుకోవద్దు

మనుషులు చేసిన హానియొక్క లెక్కలను ఉంచుకోవద్దు. ఉదాహరణకు, నువ్వు ఎవరితోనైనా ఊరికినే మాట్లాడుతున్నప్పుడు, ఉన్నట్టుండి ఆ వ్యక్తి 25 సంవత్సరాల కిందట నువ్వు అతనికి హాని చేసినట్టు నిందించాడనుకో. నువ్వు దాన్ని ఎప్పుడో మర్చిపోయావు గాని అతడు మార్చిపోలేదు. అతడు ఆ తప్పు జరిగిన రోజునే కాదు, అది జరిగిన సమయం, ఆ రోజున నిన్ను గురించి కూడా గుర్తుపెట్టుకున్నాడనుకో.
బైబిల్, ప్రేమ “అమర్యాదగా నడవదు, స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు” అని చెప్తుంది (1కొరింథీ 13:5). ప్రేమ జరిగిన కీడును మనసులో పెట్టుకోదు, ఇతరుల పాపాల లెక్క ఉంచుకోదు.  కాబట్టి మనము కలహం లేని జీవితాన్ని కొనసాగించాలంటే, ఇతరుల పలకలను ప్రతి రోజూ తప్పక శుభ్రంగా ఉంచడం నేర్చుకోవాలి! వాళ్ళు మనకి వ్యతిరేకంగా చేసిన తప్పుల లెక్కను మనము ఉంచుకో కూడదు! ఇది కలహాలను మన జీవితం నుండి దూరంగా ఉంచుతుంది.

సామెతలు 17:9
ప్రేమను వృద్ధిచేయ గోరువాడు తప్పిదములు దాచిపెట్టును. జరిగిన సంగతి మాటిమాటికి ఎత్తువాడు మిత్రభేదము చేయును.

## ఉదారంగా క్షమించండి, త్వరగా క్షమించండి

మత్తయి 5:23-24
23 కావున నీవు బలిపీఠము నొద్ద అర్పణము నర్పించుచుండగా నీ మీద నీ సహోదరునికి విరోధమేమైనను కలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చిన యెడల
24 అక్కడ బలిపీఠము నెదుటనే నీ అర్పణము విడిచిపెట్టి మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము. అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము

మనము గతంలో జరిగిన వాటిని తిరిగి చేస్తే మన స్నేహాలను కోల్పోతాం, పాడుచేసుకుంటాం. మనము గతంలో జరిగిన వాటిని మర్చిపోవాలి, విడిచిపెట్టాలి. లేకపోతే స్నేహాన్ని పాడుచేసుకుంటాం. జరిగిన ఒక అపరాధాన్ని కప్పిపుచ్చితే, మనం నిజంగా ప్రేమిస్తున్నట్లే. మనం త్వరగా క్షమించాలి, ఉదారంగా క్షమించాలి. యేసు, మనము దేవునికి ప్రార్థన చేయడానికి వెళ్లినప్పుడు, మనకు వ్యతిరేకంగా ఎవరో ఏదో అపకారం చేశారనిపిస్తే, ప్రార్థన చేయడం మొదలుపెట్టడానికి ముందు ఆ సంగతిని చక్కదిద్దాలని చెప్పాడు. కాబట్టి ఏదైనా సంగతిని అది జరిగినప్పుడే సరిచేసుకుంటే, మనము ఎప్పుడైనా ప్రార్థన చేసుకోవచ్చు. దీని అర్థం ఏంటంటే వెంటనే క్షమించడానికి బదులు పెద్ద చిట్టా పెట్టుకుంటే, ప్రార్థన చేయడం మొదలుపెట్టడానికంటే ముందే, క్షమించమని అడగడానికి అటు ఇటు చాలా పరుగెత్తవలసి వస్తుంది. అపకారం జరిగిన వెంటనే మనం క్షమాపణను తప్పక విడుదల చేయాలి, మర్చిపోవాలి, కేసుని ముగించి- పలకను శుభ్రంగా తుడవాలి! అప్పుడు, ప్రార్థన చేయడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉంటాము. పేతురు యేసు వద్దకు వచ్చి "ప్రభువా నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్నిమారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా?" అని అడిగాడు. యేసు "ఏడు మారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని" చెప్పాడు (మత్తయి 18:21-22).

అది బహుశా పేతురును ప్రియ శిష్యుడైన యోహాను చాలా ఇబ్బంది పెట్టివుంటాడు, ఇక భరించడం పేతురు వల్ల కాలేదు. కాబట్టి అతడు యేసుతో ఈ విషయం చర్చించడానికి నిర్ణయించి, బహుశా తప్పుచేసినవాని పేరు చెప్పకుండా, ఎవరినైనా ఎన్నిసార్లు క్షమించాలని యేసుని అడిగాడు. యేసుకు ఏం జరుగుతుందో తెలుసు. ఎప్పుడైతే పేతురు యేడుమార్లు క్షమించాలా అని అడిగాడో, యేసు " డెబ్బది ఏళ్ల

మారులమట్టుకని" సమాధానమిచ్చాడు. వేరే విధంగా చెప్పాలంటే, యేసు పేతురుకి ఉదారంగా ఉండాలని, క్షమిస్తూనే ఉండాలని చెప్తున్నాడు. మనము తప్పుల లెక్కను ఉంచుకోకూడదు, మనం అది చేయగలిగితే, మనుషులతో గొడవ పడడానికి కారణముండదు. ఎందుకంటే అంతా క్షమించబడింది!

## అపవాది పనులను బంధించు

ఎఫెసీ 6:12
ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.

అపవాది పనులవల్ల కూడా కలహం, గందరగోళం కలగవచ్చు. దాదాపుగా అన్నిసార్లు మన జీవితాల్లో కలహాలకు మనమే కారణమైనా, కొన్నిసార్లు అపవాది ఏమైతే చేయదలిచాడో అది కూడా మన సంబంధాల్లో గొడవలకు, గందరగోళాలకు ప్రత్యక్ష కారణం కావచ్చు! మనమేమీ తప్పు చేసి ఉండక పోవచ్చు, వాళ్ళు కూడా ఏమీ తప్పు చేసి ఉండకపోవచ్చు. కాని మన సంబంధాల్లో ఏదో చెడు జరుగుతున్నట్టు మనం కనుగొంటాం! విషయాలు వెళ్లవలసినట్టుగా వెళ్లడంలేదు! ఈ విషయంలో అపవాది సంబంధాలను పాడుచేయడానికి ప్రయత్నం చేస్తున్నట్టుగా వుంది. కలహాన్ని పుట్టించే ఆత్మ లోపలికి వచ్చి ఆ సంబంధాన్ని విడగొట్టడానికి ప్రయత్నం చేస్తుంది! ఇదిగో ఇక్కడే మనం దేవుడిచ్చిన అధికారంతో లేచి ఆత్మ ఖడ్గాన్ని వాడాలి! మనం దేవుని వాక్యాన్ని ఉచ్చరించి, సమాధానాన్ని ఆ సంబంధం మీదికి ప్రకటించాలి- ఇది నీతి, సమాధానం, సంతోషాలు ఉన్న రాజ్యపు-సంబంధం అని ప్రకటించాలి. మనం ఎల్లప్పుడూ "మేము ఏ సంబంధంలో కూడా గొడవను, విడిపోవడాన్ని సహించం!" అని చెప్పాలి. మనం దేవుడిచ్చిన అధికారాన్నివాడి జగడపు ఆత్మను మన సంబంధాలన్నిటికీ దూరంగా ఉంచాలి! మనం సమాధానాన్ని కాపాడడానికి దీనిని చెయ్యాలి.

# సవాలు

## వ్యక్తులుగా

రోమా 13:12-14
12 రాత్రి చాల గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము.
13 అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసము లైనను పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము.
14 మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.

వ్యక్తులుగా, మనం మన జీవితాల్లో గొడవలను దూరంగా ఉంచడానికి పిలవబడ్డాం. ఈరోజు మన చేతిలో ఉంది! అందుచేత చీకటి కార్యాల్ని విడిచిపెట్టి వెలుగు కవచం వేసుకోవాలి. అది ఎలా చెయ్యాలి? మనం తప్పక మర్యాదగా నడుచుకోవాలని దేవుని వాక్యం చెప్తుంది. మర్యాదగా నడవడం అంటే ఏంటి? మనం పగలు నడిచినట్టు నడుస్తూ, చీకటి పనులను, కలహాన్ని కూడా వదిలిపెట్టాలి. మనం పగటికి చెందినవాళ్లం, రాత్రికి కాదు! మనం మర్యాదగా నడుస్తూ యేసుని ధరించాలి! జగడం లేని జీవితాన్ని జీవించడానికి ఎంచుకోవచ్చు. మనం ఎవరితో ఉంటున్నామో వారితో, స్నేహితులతో, పొరుగువారితో గొడవలు పెట్టుకొనే అవకాశాలు చాలా ఉంటాయి! ఉదాహరణకు, మనం ఉన్న అపార్ట్మెంటులో, మన పొరుగువారు మ్యూజిక్ పెద్ద శబ్దంతో పెట్టినప్పుడు, మనం కూడా మ్యూజిక్ ఇంకా పెద్దదిగా పెట్టి బదులివ్వొచ్చు. మనం గొడవను పుట్టించేలా కాక మరోలా స్పందించేలా ఎంచుకోవచ్చు.

ఇది మనందరికీ ఒక సవాలే! మనకి మనం ఇలా చెప్పుకోవాలి- "ఏం జరుగుద్దో నిమిత్తం లేకుండా, ఇతరులు ఏం చెప్పినా చేసినా, గొడవలు పడడానికి మన తోవలో ఎన్ని అవకాశాలు వచ్చినా, మనం మన జీవితాన్ని కలహాలు లేకుండా జీవిద్దాం!"

## ఒక శరీరంగా

కీర్తన 133:1-3
1 సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!
2 అది తల మీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచు వరకు దిగజారిన పరిమళ తైలమువలె నుండును.
3 సీయోను కొండల మీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చి యున్నాడు.

మన సంఘల్లో కూడా కలహాలు ఉండకూడదు. కలహాలు ఏమాత్రం లేని చోట అభిషేకాన్ని, దేవుని తాజాదనాన్ని మనం అనుభవిస్తాం. అక్కడ మంచు ఉంటుంది, అలానే జీవం, ఆశీర్వాదం, శాంతి ఉంటాయి. అలాటి సంఘం ఉండడం మన మీదే ఆధారపడి ఉంది! మనం అందరం ప్రేమ, శాంతి, సామరస్యములలో నడిచే జగడములు లేని మనుషుల సమూహంగా ఉండేట్టు చూడాలి. ప్రతి ఒక్కరం మన జీవితాలనుండి గొడవలను దూరంగా ఉంచవలసిన అవశ్యకతను అర్ధం చేసుకోవాలి. ఏదైనా ఒక సమస్య వస్తే, దాన్ని వెంటనే పరిష్కరించాలి, క్షమించాలి, మర్చిపోవాలి, అవి మరలా జరగకుండా చూడాలి! మంచి విషయాలను- విజయాలను, సాధించిన వాటినే రాసిపెట్టుకోవాలి. వైఫల్యాలని, ప్రతికూలమైన వాటిని మర్చిపోవాలి. మనుషుల తప్పిదాలని మర్చిపో, ఆ తప్పులను తుడిచివేయి. ఎందుకంటే, దేవుడు మన పాపములను మరెన్నడూ గుర్తుచేసుకోకుండా వుంటానికి వాటిని సముద్ర అగాధంలో పడవేశాడు!  దేవుడు మన పాపాలను గుర్తుంచుకోనప్పుడు, మనము ఎందుకు గుర్తుంచుకొనేందుకు శ్రమపడాలి? మన జ్ఞాపకశక్తిని ఏదైనా సానుకూలమైన వాటికి వాడవచ్చు!

# 5. పశ్చాత్తాపము, ప్రార్ధన

మనలో కొంతమంది కలహాన్ని ప్రేరేపించే పనులు చేస్తాం! కాని మనం దాన్ని మార్చవచ్చు! అందుకు ఇలా ప్రార్ధించండి: "దేవా, నేను నీ సన్నిధిలో నిలబడి ఉండగా, నా హృదయాన్ని దీనముగా చేసుకొంటున్నాను. నేను చేస్తున్న కొన్ని పనులు నిజానికి కలహము చేత ప్రేరేపించబడి చేస్తున్నట్టు గ్రహించాను! కాని నేను వాటిని మార్చాలని కోరుకొంటున్నాను!"

మనలో కొంతమంది మన మాటల్లో చాలా తేలికగా మాట్లాడతాం- ఏదైనా చెప్పేటప్పుడు నిజానికి మనుషులను గాయపరుస్తున్నామని గ్రహించటల్లేదు. ఆ కారణం చేతనే మనం చాలామంది స్నేహితులను పోగొట్టుకుంటున్నాం. అలాంటివారు ఇలా ప్రార్ధన చేయాలి: "దేవా, నేను నా మాటల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను."

మనలో కొంతమందికి చాలా తీవ్రమైన భావోద్రేకాలు ఉండవచ్చు, తేలిగ్గా కోపపడతాం, అదుపు తప్పిపోతాం. కాని దేవుని వాక్యం, మనం మన కోపాన్ని అదుపు చేసుకోగలిగితే, ఒక పట్టణాన్ని ఏలే వానికన్నా మనమే ఉన్నతమైన వారమని చెప్తుంది. అలాటి వారు ప్రభువుని ఇలా అడగాలి: " దేవా, నా భావోద్రేకాలను పరిశుద్ధాత్మని ఆధీనంలోకి తేగల కృపను దయచేయి. అవమానాలను పట్టించుకోకుండా ఉండే సామర్ధ్యాన్ని దయచేయి. ఎందుకంటే నేను ప్రతికూలంగా స్పందిస్తే తప్ప అవి నన్ను మార్చలేవు. ఎవరైనా కఠినంగా మాట్లాడినా, ప్రభువా, సౌమ్యముగా స్పందించడానికి కృపను దయచేయి. లోబడి వాటిని వదిలెయ్యడానికి కృపను ఇవ్వు. ఎందుకంటే విషయాలను పట్టించుకొనే నా మొండితనం గొడవలకు కారణమౌతుంది. గొడవలు నా జీవితాన్ని వదిలినప్పుడు, ఆశీర్వాదాలు వస్తాయి. దేవా, నా జీవితంలో ఈ మార్పుని తీసుకురా. దానితో నేను పూర్తిగా కలహంనుండి విడుదల పొంది జీవిస్తాను."

మనలో కొంతమందికి మనుషులు చేసిన తప్పులను గుర్తుపెట్టుకొనే మంచి జ్ఞాపక శక్తి ఉంది. అలాటి వాళ్ళు దేవున్ని ఇలా అడగాలి: "ప్రభువా, నా జ్ఞాపకశక్తిని శుభ్రం చేసి, ఇతరులు నాకు చేసిన అపకారముల జ్ఞాపకాలను వదిలివేసేలా సహాయం చెయ్యమని అడుగుతున్నాను."

భర్తలారా, భార్యలారా, ప్రతి వివాహంలో కలహాలకు, వివాదాలకు ఎల్లప్పుడూ అవకాశం ఉంది. ప్రతి దినం ముగింపులో మన జీవిత భాగస్వాముల పలకలను శుభ్రంగా వుంచుతాం, చేసిన తప్పుల లెక్క ఉంచుకోం అని చెప్పగలగడం మన చేతుల్లోనే ఉంది. ప్రార్ధన: "దేవా, మాలో పనిచేయి, మా హృదయాల్లో మార్పుని తీసుకురా."

పశ్చాత్తాపం, ప్రార్ధనల ఫలితంగా అక్కడ స్వస్థత కలుగుతుంది, చాలాకాలంనుండి తెగిపోయిన సంబంధాలు బాగవుతాయి. శాంతి, ఐకమత్యం, మంచి అవగాహన మన హృదయాల్లోనే కాక, మన జీవితంలోని అన్నీ సంబంధాలలో ఉంటాయి. పూర్వపు స్థితిని, సమాధానాన్ని, సంతోషాన్ని తీసుకు రావడం కోసం, దేవుడు చేసిన కార్యము తెగిపోయిన ఆ సంబంధాలన్నిటినీ ప్రభావితం చేయనివ్వండి. ఎందుకంటే దేవుడు మన హృదయాలను మార్చాడు!

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, "ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు" పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ *apcwo.org/give* లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at apcwo.org/books. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to bookrequest@apcwo.org

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (apcwo.org/sermons), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2:4-5, హెబ్రీ 2:3-4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్‌బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్‌సైట్ www.apcwo.org/locations. చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని

ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపొ.కా. 10:43).

''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

# ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

మేము అందించే కోర్సులు

సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు

డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు

బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ apcwobiblecollege.org ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

## DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

ఎక్కడ చూసినా కలహాలే – కుటుంబాల్లో, పని చేసే చోట, పరిచర్యలో, సంఘంలో, ఇలా అన్ని చోట్లా.. అవి మానవ సంబంధాలను క్షీణింప జేస్తున్నాయి. కలహం అనే ఈ జాడ్యం ప్రభావితం చేయని జీవిత రంగం ఏదీ లేదు.

**కలహం అంటే ఏమిటి? అది విభజనా? పోట్లాటా? ద్వేషమా, చెడు అభిప్రాయమా? అభిప్రాయ భేదాలా? శత్రుత్వమా? లేక ప్రజల మధ్య గొడవలా?**

కలహానికి కారణాలేంటి, మన జీవితంపై దాని దుష్పరిణామాలు ఎలా ఉంటాయి, వాటిని మన జీవితం లోనుండి ఏవిధంగా తరిమివేయాలి అని తెసులుకోవడమే ఈ గ్రంథం ఉద్దేశం.

వ్యక్తులుగా మన జీవితాల్లో నుండి కలహాన్ని తరిమివేయాలని మనం పిలవబడ్డాం. ఆ రోజు వచ్చేసింది. కాబట్టి మనం చీకటి కార్యాలను విడిచిపెట్టి వెలుగు అనే ఆయుధాన్ని ధరించుకుందాం. ఇది మనందరికీ ఒక సవాలు! **"ఏమి జరిగినా సరే, ప్రజలు ఏమనుకున్నా, ఏమి చేసినా, కలహానికి ఎన్ని అవకాశాలు మన మార్గంలో వచ్చినా సరే, మనం మాత్రం మన జీవితాల్లో కలహం అనేది రానీయకూడదు"** అని మనకు మనమే చెప్పుకుంటూ ఉందాం.

**ఆశీష్ రాయచూర్**

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org